

సారంగాపూర్: బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ గ్రామాల ప్రజలు



కుభీర్: బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకుడికి కండువా కప్పుతున్న నాయకురాలు రమాదేవి



ఆదిలాబాద్ రూరల్: ముస్లింలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న అభ్యర్థి రామన్న

# ఊరూరా బీఆర్ఎస్

## జోరుగా శ్రేణుల ప్రచారం

- ర్యాలీలతో హోరెత్తిస్తున్న నాయకులు, కార్యకర్తలు
- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు
- పలుచోట్ల భారీగా చేరికలు

**ఊరూరా బీఆర్ఎస్ ప్రచారం** ఊపందుకున్నది. కార్యకర్తలు, నాయకులు గులాబీ జెండాలు చేతబూని ర్యాలీలు తీస్తూ హోరెత్తిస్తున్నారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే.. అండగా ఉంటామంటూ అభయమిస్తున్నారు. ఇక శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న, గుడిహత్నూర్‌లో బోథ్ అభ్యర్థిఅనిల్ జాదవ్, నిర్మల్ మండలంలో అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, భైంసా మండలంలో ముథోల్ అభ్యర్థి విఠల్ రెడ్డి రోడ్ షోలు, సమావేశాలు నిర్వహించారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.



నిర్మల్ అర్బన్: మైనార్టీలకు మ్యానిఫెస్టో పత్రాలు ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గుడిహత్నూర్: ప్రచారంలో పాల్గొన్న బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్



భైంసా టౌన్: వానల్ పాడ్‌లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు



భైంసాటౌన్: వానల్‌పాడ్ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



కుభీర్: బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



బోథ్: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ తుల శ్రీనివాస్



లోకేశ్వరం: పిప్రిలో జై బీఆర్ఎస్ నినాదాలు చేస్తున్న జహీదాబేగం